మహిళా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

చంచల్‌గూడ మహిళా జైలులో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా తదితరులు

మాదన్నపేట, అక్టోబర్ 2 : గాంధీ జయంతి వేడుకలను చంచల్‌గూడ మహిళా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా ముఖ్య అతిథిగా హాజరై ఖైదీలనుద్దేశించి మాట్లాడారు. మహిళా ఖైదీల సంక్షేమానికి పాటుపడుతున్నామన్నారు. ఖైదీలకు పెంచిన వేతనాలను వివరించి, జైళ్లశాఖ అందిస్తున్న ప్రయోజనాలను తెలియజేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి బాలభాస్కర్‌రావు మాట్లాడుతూ ఖైదీలు చట్టపరమైన హక్కులపై, కేసుల చట్టబద్ధతపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొని ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ బి. రవీందర్‌నాయక్, జైళ్ల శాఖ ఐజీ ఎన్. మురళీబాబు, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్, మహిళా జైలు సూపరింటెండెంట్ వెంకటలక్ష్మీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

మలక్‌పేట : దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు పీ. రవీందర్, వెంకయ్య, మధుసూదన్, రైస్‌మిల్లుల యజమానులు నాగభూషణం, జయరాములు, సుధాకర్,సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

- జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

ఎల్బీనగర్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రీ స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, ఆకుల శ్రీవాణి, రాధాధీరజ్‌రెడ్డి, రంగా నర్సింహాగుప్తా, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎల్బీనగర్ ఉప కమిషనర్ సేవా ఇస్లావత్, సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాత, ఎస్ఈ నిత్యానంద్, సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో డ్రైవర్లను సన్మానించారు. న్యూ నాగోల్ కాలనీలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. నాగోల్ చౌరస్తాలోని గాంధీజీ విగ్రహానికి తెలంగాణ పర్యాటకశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్ తదితరులు

ఎల్బీనగర్ : నాగోల్ చౌరస్తాలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పించిన తెలంగాణ పర్యాటక శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితరులు

వనస్థలిపురం: గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన నీటి పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి జీఎం డి.శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది

బడంగ్‌పేటలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరిని సత్కరిస్తున్న మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు

వనస్థలిపురం : విజయపురి కాలనీ ఫేజ్-1లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించిన బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తదితరులు

చంపాపేట : కర్మన్‌ఘాట్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరులో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, తదితర నాయకులు

సైదాబాద్ : రెడ్డిబస్తీలో రోడ్లను శుభ్రం చేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి తదితరులు

ఆర్కేపురం: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పెండ్యాల నగేశ్, అరవిందశర్మ తదితరులు

కందుకూరు: నేదునూరులో నివాళులర్పిస్తున్న మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

చంపాపేట : లింగోజిగూడ ఓల్డ్ విలేజీలో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ధర్మల్లి రాజశేఖర్‌రెడ్డి

ఆర్కేపురం: చిత్రాలేఅవుట్ కాలనీలో..

ఎల్బీనగర్ : సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కార్పొరేటర్లు, అధికారులు

బడంగ్‌పేటలో బెలూన్స్ ఎగురవేస్తున్న మీర్‌పేట, బడంగ్‌పేట మేయర్లు దుర్గా దీప్‌లాల్ చౌహాన్, పారిజాతానర్సింహారెడ్డి, అధికారులు

సైదాబాద్ : గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, సైదాబాద్ కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి తదితరులు

5న కందుకూరులో బీఆర్ఎస్ రైతు ధర్నా

- పాల్గొననున్న మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి

కందుకూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 5న కందుకూరు మండల కేంద్రంలో రైతు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ తెలిపారు. రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, దశరథ ముదిరాజ్‌తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొందరికి మాత్రమే రుణామాఫీ చేసి మరొకొందరికి మొండిచేయి చూపిందన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ. 15వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఈనెల 5న మండల కేంద్రంలో ఉదయం 10గంటలకు రైతు ధర్నాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాజీ మంత్రులు, కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి రానున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మేఘనాథ్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, దామోదర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరిస్తా..

- మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల
- మూసీ బాధితుల పిల్లిగుడిసెల డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పరిశీలన

డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో బాధితుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

సైదాబాద్, అక్టోబర్ 2 : మూసీ రివర్ డెవలప్‌మెంట్‌లో నిరాశ్రయులైన చాదర్‌ఘాట్, శంకర్‌నగర్, మూసానగర్ నిర్వాసితులకు కేటాయించిన పిల్లిగుడిసెల డబుల్ బెడ్రూమ్ ఇండ్లను బుధవారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అధికారులతో కలిసి పరిశీలించారు. చావునీ డివిజన్ పిల్లిగుడిసెల డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో మూసీ బాధితులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా ఇండ్లను కేటాయించారు. అయితే ఇండ్లల్లో కనీస సౌకర్యాలు లేవంటూ లబ్ధిదారులంతా ఆందోళనకు దిగారు. దీంతో ఎమ్మెల్యే బలాల, అధికారులతో కలిసి ఇండ్లను పరిశీలించడానికి రాగా నిర్వాసితులు సమస్యలపై మొరపెట్టుకున్నారు. తాగునీరు లేక క్యాన్లల్లో కిందనుంచి తెచ్చుకోవాల్సిన వస్తుందని, ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే తాగునీరు తమకు అందటంలేదని, వాడుకోవటానికి సైతం నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిస్తా..

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అధికారులను అదేశించారు. లబ్ధిదారుల ఇండ్లల్లో తాగునీరు, విద్యుత్, సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీటి సంపులను శుభ్రం చేసి, అదనపు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని, కొత్తగా తాగునీటి పైప్‌లైన్ వేస్తామని తెలిపారు. కిటికీలు, దర్వాజ తలుపులు, బల్కానీలకు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని హౌసింగ్ అధికారులను అదేశించారు. చిన్నారులు చంచల్‌గూడ ప్రభుత్వ పాఠశాల, కళశాలలో చదువుకునేలా చూస్తానన్నారు. మూసీ నిర్వాసితులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చావునీ డివిజన్ కార్పొరేటర్ ఎంఏ సలామ్ సాహిద్, డీసీ జయంత్, ఎఏంహెచ్‌వో డాక్టర్ అనూరాధ, జలమండలి, విద్యుత్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

అన్నదానంతో ఆత్మ సంతృప్తి

చంపాపేట, అక్టోబర్ 2: మహాలయ అమావాస్య సందర్భంగా చంపాపేట ప్రధాన మార్గంలోని ఆర్యవైశ్య కార్యాలయం వద్ద ఆర్యవైశ్య అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. అన్నదానం చేస్తే ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఆర్యవైశ్య సంఘం చంపాపేట డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి బచ్చు మహేశ్‌గుప్తా పేర్కొన్నారు. అన్న ప్రసాద వితరణ కమిటీ కన్వీనర్ ఇరుకుళ్ల విజయనాథ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరే రవీందర్ గుప్త, మధుసూదన్ గుప్తా, జగన్ గుప్తా, రమణయ్య, గురుమూర్తి, రవీందర్, లోకేశ్ గుప్తా, లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

శేఖర్ కుటుంబసభ్యులకు లక్ష రూపాయల బ్యాంకు డిపాజిట్ పత్రాలను స్నేహితులు

కందుకూరు, అక్టోబర్ 2 : నాడు తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు లేడని చలించి, అతడి కుటుంబానికి అండగా నిలవాలని తలంచారు. అందరూ కలిసి కొంత మొత్తాన్ని సేకరించి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని లేమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2008 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థి గుల్వి శేఖర్ ఇటీవల మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. కుటుంబ పెద్దను కొల్పోడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న నాటి శేఖర్ తోటి మిత్రులు తమ డబ్బులతోపాటు ఇతరుల వద్ద విరాళాలు సేకరించి లక్ష రూపాయలను జమచేశారు. కుటుంబం పేరుతో బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. బుధవారం శేఖర్ కుటుంబసభ్యులకు డిపాజిట్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బాలక్రిష్ణ, శ్రీనివాస్, కృష్ణా, శ్రీశైలం, నరేశ్, కుమార్, నవీన్ కుమార్, రవీందర్, నరేశ్,బాబు, సంధ్యారాణి, జంగయ్య, బాబు, సదానంద్ అశోక్, నాగారన్జున, శేఖర్‌లు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న భార్యాభర్తలు అరెస్టు

ఎల్బీనగర్, అక్టోబర్ 2 : గంజాయి విక్రయిస్తున్న భార్యాభర్తలను ఎల్బీనగర్ ఎస్ఓటీ, సివిల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి ద్విచక్ర వాహనం, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం .. గుంటూరు జిల్లా ముటుకూరు గ్రామానికి చెందిన యరపతి గోపి(25),చల్లా ఉమామహేశ్వరి(24) ఇద్దరూ భార్యాభర్తలు. వీరు మాచర్లకు చెందిన చల్లా శివనాగరాజు వద్ద గంజాయిని తెచ్చి నగరంలో పలువురికి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 1న సాయంత్రం ఎల్బీనగర్ హ్యుండయ్ షోరూం వద్ద గోపి, ఉమామహేశ్వరి నాగోల్‌లోని అంధుల కాలనీకి చెందిన తంగెళ్ల ప్రభుచరణ్‌కు (20)కు గంజాయిని విక్రయిస్తుండగా విశ్వసనీయ సమాచారంతో ఎల్బీనగర్ ఎస్ఓటీ, సివిల్ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. వారి వద్ద 930 గ్రాముల గంజాయి ప్యాకెట్లు, ఒక ఆక్టీవా వాహనం, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

బంధువుల ఇంటికి వెళ్లివచ్చేసరికి..

మలక్‌పేట, అక్టోబర్ 2 : చనిపోయిన బంధువుల ఇంటికి వెళ్లివచ్చేసరికి చోరీ చేసిన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్ భవానీనగర్‌లో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ గిరిబాబు గత నెల 29న నల్లగొండలో బంధువు చనిపోవడంతో తాళం వేసి ఊరికి వెళ్లాడు. 30న తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా అల్మారాలో దాచిన రూ. 3 వేల నగదు, తులంన్నర బంగారం, వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయని గుర్తించి వెంటనే మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చంపాపేట : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తుందని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్మల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన శ్రీనివాస్ మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. అతడికి మంజూరైన రూ. 60 వేల చెక్కును బుధవారం కార్పొరేటర్ అందజేశారు. నాయకులు శ్రీధర్‌గౌడ్, ఆర్మీ శ్రీధర్, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

పూల పండుగ షురూ!

- వాడవాడలా ఎంగిలిపువ్వు బతుకమ్మ

హయత్‌నగర్ : సూర్యనగర్ కాలనీ రోడ్ నంబర్ -11 కమిటీ ఆధ్వర్యంలో శ్రీభవానిదేవి సమేత శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి ఆలయ ఆవరణలో 'ఎంగిలిపువ్వు బతుకమ్మ' ఆడుతున్న మహిళలు

మలక్‌పేట, అక్టోబర్ 2: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీమధుసూదన్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ సర్కిల్-6 పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం మూసారాంబాగ్‌లో నిర్వహించిన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి దంపతులు, జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ సర్కిల్-6 ఏఎంహెచ్ఓ అనూరాధ పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ ఆటో డ్రైవర్లను, పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి మాట్లాడారు. జవాన్లు రమేశ్, గోవిందర్‌రెడ్డి, సూపర్ వైజర్లు గణేశ్, శ్రీనివాస్, అక్షయ్, ముజీబ్, వై.శ్రీనివాస్, నర్సింగ్, పాల్గొన్నారు.

మలక్‌పేట : లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాక్స్ విజిన్ చౌరస్తా వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

మలక్‌పేట : మూసారాంబాగ్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, ఏఎంహెచ్ఓ అనురాధ, పారిశుధ్య సిబ్బంది

కందుకూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సైదాబాద్ : బతుకమ్మలకు పూజలు చేస్తున్న సైదాబాద్ కార్పొరేటర్ అరుణారవీందర్ రెడ్డి, ఏఎంహెచ్‌వో డాక్టర్ అనూరాధ తదితరులు

హయత్‌నగర్ : సత్యనారాయణ కాలనీలో బతుకమ్మలకు పూజలు నిర్వహిస్తున్న కాలనీ అధ్యక్షుడు రొయ్య భాస్కర్, కాలనీవాసులు

ఎల్బీనగర్ అక్షర స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు

మన్సూరాబాద్: బాలాజీనగర్‌లోని ఎస్ఆర్ ఎన్‌క్లేవ్‌లో బతుకమ్మను తీసుకెళ్తున్న మహిళ

ఎల్బీనగర్‌లోని లలితనగర్‌లో..

కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరినిటీ గెటెట్ కమ్యూనిటీలో..

మలక్‌పేట : స్వర్ణ చతుర్భుజ పార్కు ఎదుట..

ఫుట్‌బాల్ స్కేటింగ్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: రాష్ట్ర ఫుట్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. బుధవారం మామిడిపల్లి(రంగారెడ్డి)లో నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశం(ఏజీఎమ్)లో సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. కొత్త కార్యవర్గంలో ఖాజా పాషా(అధ్యక్షుడు), నసీరుద్దీన్(ఉపాధ్యక్షుడు), రాజిరెడ్డి(కార్యదర్శి), ఎహసాన్ అహ్మద్(సంయుక్త కార్యదర్శి), షాజన్ బేగమ్(కోశాధికారి) ఎన్నికయ్యారు.

డెక్కన్ డెర్బీ విజేత అర్కాడియన్

హైదరాబాద్ రేస్ క్లబ్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, రేస్‌టు విన్ వ్యవస్థాపకుడు వై గోపీరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంతకు ముందు ప్రముఖ డిజైనర్ శివన్, నరేశ్ వైవిధ్యంగా రూపొందించిన డ్రెస్సులతో మోడళ్లు క్యాట్‌వాక్‌తో అలరించారు.

హైదరాబాద్, ఆట ప్రతినిధి: మలక్‌పేటలోని హైదరాబాద్ రేస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డెక్కన్ డెర్బీ చాంపియన్‌షిప్‌లో అర్కాడియన్ టీమ్ విజేతగా నిలిచింది. బుధవారం ఆఖరి వరకు హోరాహోరీగా రైడింగ్ అర్కాడియన్ టీమ్ తరపున జాకీ సక్లయిన్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. గుర్రాన్ని అద్భుతంగా దౌడ్ తీపిస్తూ అందరికంటే అగ్రస్థానంలో నిలిపాడు. టోర్నీ విజేతగా నిలిచిన అర్కాడియన్ టీమ్ ఓనర్ సైరస్ పాలియా, ఫ్రెనీ పాలియాకు నిర్వహకులు రూ.94లక్షల ప్రైజ్‌మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో